epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 138 | 11-08-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00






## సాగర్‌లో ముగిసిన వరుణయాగం

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు.

వార్త 2లో

### పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు

వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు






## రాంచీలో విద్యార్థుల ఆందోళన

### విద్యార్థుల నిరసనలతో దద్దరిల్లిన రాజధాని

ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులురాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్స్‌పై స్పందించాల్సిందేనంటూ విద్యార్థులు నినదించారు. విద్యార్థులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

2



## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగియనుంది. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది.

2



## మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టమ్ పూర్తి

2

మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు.

## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

### కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు




2

:దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మోప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని లవ్లీనా తెలిపారు.

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

### అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు

### హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు.



2



2

## 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'

## స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం

### సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి,




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గొప్ప ముందడుగని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయారని, ఇప్పుడు కొత్త కార్డులు ఇవ్ంవడంతో పాటు, స్మార్ట్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు.

2



## హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

# రాంచీలో విద్యార్థుల ఆందోళన

### విద్యార్థుల నిరసనలతో ద్దరిల్లిన రాజధాని



**రాంచీ, అక్షరకలం ప్రతినిధి**

ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులురాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్స్‌పై స్పందించాల్సిందేనంటూ విద్యార్థులు నినదించారు. విద్యార్థులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంది. పలు కూడళ్లు, రహదారులపై బారికేడ్లను ఏర్పాటు చేసింది. సున్నిత పరిస్థితులున్న ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. రాంచీలో నేడు ఇప్పటికే స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. రాజధానికి వచ్చే వారి సంఖ్యను వీలైనంతగా పరిమితం చేసేందుకు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలు, రాష్ట్ర రహదారులపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. పేపర్ లీక్స్ ఉదంతంపై ఇప్పటివరకూ పలు మార్లు విద్యార్థులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై దృష్టి సారించేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక ప్యానల్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయితే, ప్రభుత్వ చర్యలపై పెదవి విరుస్తున్న విద్యార్థులు గతంలో ప్రకటించినట్టు అసెంబ్లీ వరకూ ర్యాలీ ప్రారంభించారు.

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

### 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగియనుంది. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది. అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండు సార్లు గడువు పొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

# మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టమ్ పూర్తి

### భౌతిక కాయాన్ని స్వగ్రామం తరలింపు

### తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

### అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్‌పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్‌పూర్‌కు ప్రియాంక డెడ్‌బాడీని కుటుంబసభ్యులు తరలించారు. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి, రాజమండ్రి



అర్బన్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గాంధీ ఆస్పత్రికి చేరుకుని.. ప్రియాంక తండ్రిని ఓదార్చారు. ప్రియాంక మృతదేహం వెంట ఏక్లాస్‌పూర్ గ్రామానికి రాజమండ్రి టీడీపీ అధ్యక్షుడు వెంకట రమణా చౌదరి వెళ్లనున్నారు. అలాగే ఏపీ మంత్రి టీజీ భరత్.. ప్రియాంక స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల చెక్‌ను ప్రియాంక తండ్రికి మంత్రి అందజేయనున్నారు.

# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

## కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

:దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ





గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వీనా తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే...గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించకపోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

### అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు

### హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

# 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'

### ఇంటిపై జాతాయ జెండాను ఆవిష్కరించిన రామచంద్రారవు

**హైదరాబాద్,**

'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ..14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. రాబోయే ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు. లాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత్' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

# హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని అన్నారు. త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు. ఏటా స్వాతంత్య దినోత్సవం నాడు కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని 2022 నుంచి ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారీ జాతీయ జెండాను ఎగురవేసి.. వికసిత భారత్‌కు మన ఉమ్మడి కట్టుబాటును చాటుదామని మోదీ కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నవారు కనబరిచిన ధైర్యసాహసాలు భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ కొనియాడారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో మొదలైన ఉద్యమం మన దేశ స్వాతంత్య పోరాటానికి నిర్ణయాత్మక ప్రేరణను ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇదిలావుంటే తమ రాష్ట్రంలో వందేమాతర గీతాన్ని పూర్తిగా పాడబోమని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.మురళీధరన్, కాంగ్రెస్ ఎంపీ రాజ్‌మోహన్ ఉన్నిథాన్ స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని తెలిపారు.

# సాగర్‌లో ముగిసిన వరుణయాగం

### పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు

### వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు

**నాగార్జునసాగర్,**

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు , వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు , రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం



ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

## –ఈ నెల 15న సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## –సభాస్థలి, హెలిపాడ్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్

అక్షర కలం, అందోలు:

ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డికి రానున్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సంగారెడ్డిలో అధికారికంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను, అంబేద్కర్ స్టేడియంలోని బహిరంగ సభ స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో



కలిసి పరిశీలించారు. అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అరకొరగా మాత్రమే రేషన్ కార్డులు అందాయని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి 5 లక్షల మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించబోతున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంగారెడ్డి గడ్డపై ఘన స్వాగతం పలుకుతామని జగ్గారెడ్డి తెలిపారు. సుమారు 50 వేల మంది జనసమీకరణతో ఈ బహిరంగ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# మద్యం మత్తులో నర్సరీలో వాటర్ ట్యాంక్ ధ్వంసం ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని గ్రామస్తుల విజ్ఞప్తి

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



జోగులాంబ గద్వాల జిల్లాలోని వీరాపురం గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కల పెంపకం నర్సరీలో గుర్తుతెలియని వ్యక్తులు వాటర్ ట్యాంక్‌ను ధ్వంసం చేసిన ఘటన చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కలకు నీటిని అందించేందుకు నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను కొందరు యువకులు మద్యం మత్తులో రాత్రి సమయంలో ధ్వంసం చేసినట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు. మొక్కల పెంపకానికి అవసరమైన నీటిని నిల్వ చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ వాటర్ ట్యాంక్ ధ్వంసం కావడంతో నర్సరీలోని మొక్కలకు నీటిని అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉన్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల చివరకు ప్రజలకే నష్టం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో నర్సరీ ప్రాంతంలో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు నిఘా పెట్టాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు అధికారులను కోరారు.

# పోరాటాలతోనే పెట్టుబడిదారుల మెడలు వంచాలి గద్వాలలో కార్మిక, రైతు సంఘాల జైల్‌భరో



గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

గద్వాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ రైతుల రుణమాఫీపై నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం సరికాదన్నారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గోపాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా నాయకులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.నరసింహ, జి.రాజు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సింగరేణి జిఎం కార్యాలయం ముట్టడి.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,12 వ వేతన కమిటీ ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో సోమవారం జీఎం కార్యాలయం ముట్టడి చేసి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ , ఐ ఎన్ టి యు సి, హెచ్ ఎం ఎస్, సిఐటియు అనే నాలుగు జాతీయ బొగ్గు కార్మిక సంఘాల ప్రతినిధులుగా, కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని బొగ్గు కార్మికుల తరపున, బొగ్గు కార్మికులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై మీ తక్షణ జోక్యాన్ని కోరుతూ సోమవారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు కార్మికులతొ ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక జీఎం వీసం కృష్ణయ్య కు నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కె సారయ్య, జె వెంకటేశ్వర్లు,ఎస్ఎ నభి, బాలప్రసాద్ ,ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం ఎన్ సి డబ్ల్యు ఏ --11 యొక్క గడువు 30.06.2026 తో ముగిసిందని, 12వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం 01.07.2026నుండి అమలులోకి రావలసి ఉన్నదని, జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ జె బి సి సి ఐ- 12 ఏర్పాటు ప్రక్రియ ఇంకా ప్రారంభించబడలేదని జె బిసిసిఐ -12 ఏర్పాటులో జరుగుతున్న ఆలస్యం కారణంగా బొగ్గు కార్మికులలో తీవ్ర అసంతృప్తి నిరాశ నెలకొన్నదని వారు అన్నారు.అదే సమయంలో, గత జాతీయ బొగ్గు వేతన ఒప్పందాలలో అంగీకరించి ప్రస్తావించిన అనేక అంశాలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయనీ, 12వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం ఎన్ సి డబ్ల్యు ఏ 12 పై చర్చల కొరకు జె బి సి సి ఐ -12ను వెంటనే ఎటువంటి ఆలస్యం లేకుండా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఎన్ సి డబ్ల్యు ఏ 12 పై చర్చలను వెంటనే ప్రారంభించి, 01.07.2026 నుండి రావలసిన వేతన సవరణను పరిష్కరించాలని, జాతీయ బొగ్గు వేతన ఒప్పందాలలో పెండింగ్ లో ఉన్న అన్ని అంశాలను అంగీకరించిన ప్రస్తావించిన అంశాలను అక్షరాల వెంటనే అమలు చేయాలని వారు కోరారు. బొగ్గు కార్మికుల వేతనాలు, సర్వీస్ నిబంధనలు, సంక్షేమం, చట్టబద్ధమైన హక్కులకు సంబంధించిన పెండింగ్ అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పై డిమాండ్లపై తక్షణమే తగు చర్యలు తీసుకొని,జెబి సి సి ఐ --12 ఏర్పాటు ప్రక్రియను ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కోసూరి సత్యనారాయణ, బాబురావు, గొచికొండ సత్యనారాయణ, వీర నాయక్, కోంగర వేంకటేశ్వర్లు, దాట్ల వేంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాలొత్ హరిసింగ్, విష్ణు వర్ధన్,మఖ్బుల్ జాని, జిఎ శ్రీనివాస్, మైఖేల్, వీరస్వామి, ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఇల్లెందు లో ప్రదర్శన,రాస్తారోకో.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైలుభరో కార్యక్రమం నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా,ట్రేడ్ యూనియన్లు ఇచ్చిన పిలుపుమేరకు ఇల్లందులో సోమవారం జగదాంబసెంటర్ నుండి బుగ్గవాగు వంతెన వరకు ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్.ఏ.నబి, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి నాయిని రాజు,ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,ఏఐకేఎస్ మండల నాయకులు బొప్పిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కాశబోయిన సారయ్య, సిపిఐ(ఎం-ఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ఇతర దేశాలతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విబిజిరామ్ జి చట్టాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధిహామీ పతాకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై,రైతాంగం పైన తీవ్ర బారాలు మోపుతున్న విద్యుత్ చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దేశంలో పండుతున్న పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించి రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పోలీసులు 150మందిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి రైతు,కార్మిక సంఘాల నాయకులను స్టేషన్లో నిర్బంధించి అక్రమంగా కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు యం.డి.రాసుద్దిన్,అజ్మీర బిచ్చా,ఆలేటి కిరణ్,బంటు యాదగిరి,పూనెం రంగయ్య,పాయం వెంకన్న,మాదారపు వెంకటేశ్వర్లు,మల్లెల వెంకటేశ్వర్లు, ధారావత్ రాందాస్,కొప్పుల శ్రీనివాస్,పూనెం కుమార్, బానోత్ రామ్ సింగ్, మహిమూద్, తిరుమలరావు, యనగంటి చిరంజీవి, రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా మరోసారి బాబు నాయుడు

## ఏకగ్రీవంగా ఎన్నిక.. విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్ష

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా శ్రీ శారద విద్యాసంస్థల వ్యవస్థాపకులు, అధినేత శ్రీ బాబు నాయుడు గారు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల వ్యవస్థాపకులు, యాజమాన్యాల సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యా సంస్థల ప్రతినిధులు బాబు నాయుడుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గతంలో అధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలను, ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని పలువురు అభినందించారు. ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా పాఠశాలలను ప్రోత్సహించడం, విద్యారంగంలో సానుకూల మార్పులకు కృషి చేయడం వంటి అంశాలపై సంఘం మరింత చురుగ్గా పనిచేయాలని సమావేశంలో ఆకాంక్షించారు. బాబు నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యా ప్రమాణాల పెంపునకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ బాబు నాయుడు గారికి పలువురు విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో జిల్లా ప్రైవేట్ విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

వీణవంక, ఆగస్టు 10 ( అక్షర కలం ):



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ?మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా అల్లంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పులి మదనయ్య, ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల గోపాల్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీలోని మిగతా కార్యవర్గ పదవులను త్వరలోనే భర్తీ చేస్తామని మండల పార్టీ నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, పార్లపల్లి రమేష్, దేవేందర్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కిరణ్, విద్యాసాగర్, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో కధం తొక్కిన కార్మికులు

## నేతల అరెస్టులతో ఉద్రిక్తత

## కారేపల్లిలో జైల్ భరో విజయవంతం

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి : కేంద్రప్రభుత్వ కార్మిక, కర్షక రైతు విధానాలపై నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగానిర్వహించిన జైలు భరో కార్యక్రమం కారేపల్లిలో విజయవంతమైంది. సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు కారేపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో, మానహారం చేపట్టారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ను అదుపులోకి తీసుకోని పోలీసు వాహనంలో స్టేషన్ కు తరలిస్తుండగా కార్మికులు వాహనానికి అడ్డుపడ్డారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. వ్యకాస నేతను స్టేషన్ కు తరలించిన అనంతర మిగితానాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ సైతం కార్మిక సంఘంనేతలునిరసన కార్యక్రమాన్ని సాగించారు. ఈసందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర లు మాట్లాడతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలు, కార్మికులు, రైతులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పేదలకు పని కల్పించే ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని కొనసాగించాలని ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే రేషన్ షాపులను నిర్వీర్యం చేసి.నిరుపేదలకు 35 కేజీలబియ్యం అందజేసే ఏఏవై కార్డులకు బియ్యం కుదించిందన్నారు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లతో కార్మికుల శ్రమను దోచుకోవటానికి కార్పొరేట్ సంస్థలకు హక్కు కల్పించారన్నారను. ఇక 12 గంటల పనివిధానం రానుందన్నారు పని భారం తగ్గించి కనీస వేతన చట్టం అమలు చేయాలని.వ్యవసాయ చట్టాలు, విద్యుత్ చట్టాలను తీసుకవస్తుందని దీంతో వ్యవసాయ రంగంలో చిన్న సన్నకారు రైతులపరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ప్రజల నిరసన జైల్ భరోతో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, పాసిని నాగేశ్వరరావు, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు సురభాక ధనమ్మ, కొండబోయిన ఉమావతి, సీఐటీయు ముక్క సీతారాములు, అజ్మీర శోభన్, సోమందుల నాగమణి, ఎల్లబోయిన రాధ, గుర్రం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి, శనగ రాంబాబు, ఆదెర్ల వినయ్, రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, కొండల్‌రావు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడాలి.

అక్షర కలం / భద్రాచలం

పాత మార్కెట్ సమీపంలో గిరిమార్ట్ పక్కన ఉన్న +జజ ప్రభుత్వ భూమిని కాపాడాలి.నిర్మాణం జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదు సబ్ కలెక్టర్,ఎంతోనిజాయితీగాపనిచేస్తున్నసబ్.కలెక్టర్,మీరుఎక్కడ.ప్రభుత్వ భూమిని కాపాడుకోలేని పరిస్థితిలో ప్రభుత్వ అధికారులు ఉన్నారా.+జజ అధికారులు రెవిన్యూ అధికారులకి, సబ్.కలెక్టర్.కిఫిర్యాదుచేసినఆభూమిని+జజఅధికారులకుస్వాధీనపరచలేకపోతునారు.పేదప్రజలు ఉండడానికి గూడు లేక ఐదు సెంట్ల భూమి లో ఇల్లేస్తే వెంటనే ఎమ్మార్వో.సబ్.కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు వచ్చి కూల్చివేస్తున్నప్పుడు,ఇది ప్రభుత్వ భూమి అని ప్రభుత్వ సెక్టార్ కు సంబంధించిన భూమిని అనితెలిసిన అధికారులునసబ్.కలెక్టర్ఎందుకుపట్టించుకోవడంలేదుప్రభుత్వభూమినిపంచినామా చేసి +జజ అధికారులకు
అప్పచెప్పినప్పుడుసంబంధితసర్వేనెంబర్లుఉన్నప్పటికీఎం.ఆర్.ఓఇప్పటివరకుఎందుకుపట్టించుకోవడం లేదు.కోర్టు స్టే వచ్చిందని చెప్పిన ఎమ్మార్వో ఇప్పటివరకు నోటీస్ ని ఎమ్మార్వోఆఫీస్.లోమరియుప్రభుత్వభూమిలోనిర్మాణంచేస్తున్నప్రదేశంలోఎందుకుఅంటించడంలేదు.కోర్టు స్టేలోఏముందిఆవిషయాన్నిఇప్పటివరకుఎందుకుప్రజలకితెలియజేయడం లేదు.
xణూా పిఓఎందుకుపట్టించుకోవడం లేదు.
ప్రభుత్వభూమిఅయినప్పుడుప్రభుత్వ అధికారులేకొంతమందివ్యక్తులకు కొమ్ముకాస్తున్నారా,ప్రభుత్వభూములో నిరుపేదలు ఇల్లులు వేసినప్పుడు హడావుడి చేసిన అధికారులు మీరు ఎక్కడ. గ్రామపంచాయతీ ఈవో అక్రమంగా నిర్మాణం జరుగుతుంటే మీరుఎక్కడున్నారుఎందుకుపట్టించుకోవడంలేదు.ఈవిషయంపైఉన్నతాధికారులకి ఫిర్యాదు చేస్తాం ప్రభుత్వ భూమిని కాపాడుదాం లేదా నిరుపేదలకి పంచి పెడదాం.





అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు. ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్దం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘావత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్



నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది మున్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోకపోతే బీజేపీకి పుట్టగతులు ఉండవు

## దేశవ్యాప్తంగా జైల్‌భరో.. మహబూబ్‌నగర్‌లో భారీ ర్యాలీ, రాస్తారోకో

## నాలుగు కార్మిక చట్టాలను ఉపసంహరించాలి.. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 10. అక్షర కలం :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా మరో క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టి బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

దేశవ్యాప్త జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. తొలుత మున్సిపల్ టౌన్‌హాల్‌లో సభ నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా గడియారం చౌరస్తా, పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడి నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షురాలు ఎల్. పద్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాస్వామ్యవాదులు జైల్‌భరో కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు. ఈ విధానాలను తక్షణమే మార్చకపోతే మరింత ఉధృతమైన ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

**కార్మిక హక్కులను కాపాడాలి**

ఏఐకేఎస్ రైతు సంఘం నాయకులు ఏ. రాములు, ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. రామచంద్రర్, సీఐటీయూ సీనియర్ నాయకుడు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి



కురుమూర్తి, టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. వెంకటేష్, జిల్లా కార్యదర్శి సాంబశివుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. సురేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి ఎం. రామ్మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, దీప్లా నాయక్ తదితరులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, అదనపు పని పేరుతో కార్మికులపై భారం మోపే విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కులను నిర్వీర్యం చేసే చర్యలను నిలిపివేయాలని అన్నారు.

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి**

రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, విత్తన సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్తు చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని, అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా రైతుల ప్రయోజనాలను కాపాడాలని అన్నారు.

**స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత**

స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. వీవీఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అమాలీల కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని, ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, పింఛన్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఎత్తివేయాలనే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.

**ఉపాధి హామీ పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి**

వీబీజీ రాంజీ పథకాన్ని ఉపసంహరించుకుని మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని నాయకులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలను విడనాడి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని నాయకులు స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు, ప్రజాస్వామ్యవాదుల హక్కులను కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి..

## సోనియా గాంధీ యూపీఏ ఛైర్ పర్సన్ గా ఉండి 2004లో గోదావరి నదిపై మహారాష్ట్ర నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోలేకపోయారు..

## ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాజెక్టులు నిర్మించకపోతే రాష్ట్ర ప్రజలు క్షమించరు..

## -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల ఆగస్టు 10 (అక్షర కలం)**

పట్టణంలోని స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలు పడాలని వరుణ యాగం చేస్తున్నాడు..కానీ మానవ ప్రయత్నం కూడా ఉండాలి..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్మించిన ప్రాజెక్టులన్ని పున పరిశీలించాలని గోదావరి రివర్ బోర్డు కు సూచించడం వలన



ఇప్పటికే కేంద్ర జల వనరుల శాఖ ఆమోదం పొంది కాళేశ్వరం ప్రాజెక్టు పై నిర్మించిన ప్రాజెక్టులను ఇబ్బందిలోకి నెట్టివేసే ప్రయత్నం..రాష్ట్ర విడిపోయాక చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడే తెలంగాణ పై విషం కక్కాలని అనుకున్నాడు.. కానీ ఓటుకు నోటు వ్యవహారంలో అడ్డంగా దొరికిపోవడం వలన ఏమి చేయలేకపోయాడు..అప్పుడు ఆ కేసు లో రేవంత్ పాత్ర కీలకంగా ఉంది..

రేవంత్ చంద్రబాబుకు ప్రియ శిష్యుడు..

ఆయన గురుభక్తి కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు కాళ్ల వద్ద తాకట్టు పెడతానంటే ఎవరూ ఊరుకోరు..రేవంత్ రెడ్డికి పాలనపై పట్టులేదు..రేవంత్ రెడ్డి– ఉత్తంకుమార్ రెడ్డిలు చేతులెత్తేశారు.. ఇక రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి..దేవుడు కరుణిస్తాడు అందుకే ప్రకృతి వైపరీత్యంతో వర్షాలు పడి నీరు సమృద్ధిగా చేరింది..

ప్రకృతి వైపరీత్యం వచ్చినప్పుడు రైతులను రక్షించడానికి కేంద్రం పసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువచ్చింది..ఆగస్టు 15 వరకు దానిని పొడగించింది..

ఇందులో రైతు 25% మిగతా 75% లో రాష్ట్ర ప్రభుత్వం 37.

5 శాతం, కేంద్రం 37.5 భరిస్తుంది

రైతులు చెల్లించాల్సింది కూడా అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు..

అన్నారం – సుందిళ్ల ప్రాజెక్టుకు 100 కోట్లకు మించి కావు..కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం నిర్మాణానికి వంద కోట్ల కన్నా ఎక్కువ ఖర్చవ్వదు..రెండు పూర్తి అయితే నీటిని పట్టుకొని రివర్స్ పంపింగ్ ద్వారా రాష్ట్రంలో 60 శాతం నీటి సమస్యను తీర్చవచ్చు..2004లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉంది.. మహారాష్ట్రలో పృథ్వీరాజ్ సింగ్ చౌహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సోనియాగాంధీ గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టుల విషయంలో చేతులెత్తేశారు.. ప్రధాని మోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహిత్యముంది ..

దానిని వినియోగించుకొని తుమ్మడిశెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయించాలి లేకపోతే ప్రజలు క్షమించరు..

# బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన కిషోర్ కుమార్ కుటుంబానికి 2004 బ్యాచ్ స్నేహితుల ఆర్థిక చేయూత

**వనపర్తి జిల్లా అక్షర కలం ప్రతినిధి**

వనపర్తి పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన కిషోర్ కుమార్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కిషోర్



కుమార్ మృతి చెందడంతో భార్య ఉమామహేశ్వరి కుటుంబాన్ని నడిపించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్నేహితుల దృష్టికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కిషోర్ కుమార్‌తో చదువుకున్న 2004 బ్యాచ్ స్నేహితులు మానవతా దృక్పథంతో స్పందించారు. స్నేహబంధానికి నిదర్శనంగా అందరూ కలిసి తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా 2004 బ్యాచ్‌కు చెందిన స్నేహితులందరూ కలిసి రూ.41,000 ఆర్థిక సహాయాన్ని కిషోర్ కుమార్ భార్య ఉమామహేశ్వరికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంతైనా అండగా నిలవాలని, కిషోర్ కుమార్ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టకాలంలో తమ స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన 2004 బ్యాచ్ స్నేహితుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. స్నేహం అనేది కేవలం కలిసి చదువుకోవడం, కలుసుకోవడం మాత్రమే కాకుండా కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 2004 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పాల్గొని, కిషోర్ కుమార్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో గంజాయి విక్రయాల ముఠాపై పోలీసుల దాడులు

## ఫిజియోథెరపిస్ట్ అరెస్ట్ -- మరో ముగ్గురు నిందితులు పరారీ

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం సుల్తానాపురం గ్రామంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో పోలీసులు నిర్వహించిన దాడుల్లో 1 కేజీ 4 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి అలంపూర్ సీఐ ప్రదీప్ అల్లంపూర్ ఎస్సై మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పోలీసులు గంజాయితో పాటు డిజిటల్ వెయింగ్ మెషీన్, మొబైల్ ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ




కేసులో చంద్రకాంత్ గౌడ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. నిందితుడు వృత్తిరీత్యా కర్నూలులో ఫిజియోథెరపిస్ట్‌గా క్లినిక్ నిర్వహిస్తున్నాడని సీఐ తెలిపారు. వైద్య వృత్తిలో ఉంటూ గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నాడని స్థానికంగా చర్చనీయాంశం అయ్యింది ప్రాథమిక విచారణలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ (చీణ్మూా) చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని అలంపూర్ సీఐ ప్రదీప్ తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయం

శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. సరిగ్గా వామప్ మ్యాచ్‌కు ముందు రోజు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయమైంది. నెట్ సెషన్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. శుభ్‌మన్ గిల్ బొటన వేలికి బంతి బలంగా తాకింది. దాంతో నొప్పితో శుభ్‌మన్ గిల్ విలవిలాడాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఆపేసి ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స చేయించుకున్నాడు.సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ ఫార్మాట్‌కు సిద్దమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2027లో భాగంగా రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లింది. మంగళవారమే అక్కడికి చేరుకున్న భారత్.. బుధవారమే తమ సన్నహకాలను ప్రారంభించింది. గురువారం నెట్ సెన్సేషన్‌లో శుభ్‌మన్ గిల్ తీవ్రంగా బ్యాటింగ్ సాధన చేశాడు. అయితే బొటన వేలికి గాయం కావడంతో మెడికల్ సాయం తీసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ గాయం పెద్దదా? చిన్నదా? అనేది తెలియాల్సి ఉంది.ఇప్పటికే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో దేశవాళీ పేస్ సెన్సేషన్ అకిబ్ నబీకి తొలిసారి టీమిండియా పిలుపు దక్కింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో సరాన్ష్ జైన్ జట్టులోకి వచ్చాడు.



# ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది.ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది.

సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు.తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే ఉంది.రూ.14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# కింగ్ జాకీ క్వీన్..మూవీపై ఆసక్తికర అంశం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు. గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.

# సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సాగర తీరాన వేద మంత్రోచ్ఛారణ

## వర్షాల కోసం ఘనంగా 'వరుణ యాగం'

## 108 మంది రుత్వికుల వేద పారాయణం నడుమ పూర్ణాహుతిగావించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. ఈ వరుణయోగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం,ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణానది ఒడ్డున చతుర్విధ పారాయణం తో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బిసి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు. ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మరో విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు లు కే కేశవ రావు ,సుదర్శన్ రెడ్డి ,మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి, ఆలేరు,భువనగిరి, తుంగతుర్తి,వి ంర్యాలగూడ,దేవరకొండ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి , బాలునాయక్,కార్పొరేషన్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్డిఓ రమణా రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 12న నల్గొండకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ -- కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఈనెల 12 న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుష్రుమ్ నీలాదేవి ,రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ ,రేణిగుంట్ల ప్రవీణ్ లు ఈనెల 12న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటారని, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఎస్సీ ఎస్టీ ల పై దాడులు , ఉద్యోగాల లో రోస్టర్ పాయింట్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు, తదిత అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## నూతనంగా ఇరానీ చాయ్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం






అక్షర కలం, చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం చౌరస్తాలో మహమ్మద్ రబ్బాని ఆధ్వర్యంలో ఇరానీ చాయ్ హోటల్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి విచ్చేసి రిబ్బన కట్ చేసి ప్రారంభించారు.అనంతరం యజమాని మహమ్మద్ రబ్బాని లింగస్వామి,ఐదవ వార్డ్ మెంబర్ కట్ల వనజ పుష్కరాచారికి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,వార్డ్ మెంబర్లు మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి సతీష్,రాచకొండ రమేష్,గునిగంటి రాజు గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,రిపోర్టర్ సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,కరోబార్ పున్నం యాదగిరి,మహమ్మద్ ముస్తఫా ఖాన్,బానోత్ కిరణ్ నాయక్,వడ్డేపల్లి శివప్రసాద్,బానోతు గణేష్ నాయక్,మండల ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందించాలి -- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

అక్షరకలం నాంపల్లి



సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తుమ్మలపల్లికి చెందిన పలువురు నివాసితులను పార్టీలోకి ఆహ్వానించిన ఆయన, ఆగస్టు 6 నుండి 14 వరకు నల్లగొండ జిల్లాలో జరుగుతున్న ప్రచార యాత్రను జయప్రదం చేయాలని, సెప్టెంబర్ 1న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ తరఫున పలు డిమాండ్ లు చేశారు. ?సార్వత్రిక విద్య, వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. పంటలకు కనీస మద్దతు ధర కి చట్టబద్ధత కల్పించాలి. నిరుద్యోగ నిర్మూలనకు ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ?మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి మరియు కార్మికుల హక్కులను పరిరక్షించాలి. ?ఎస్ఎల్బిసి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలి. పేదలకు ఇళ్ళు, ఉపాధి పనులను కల్పించాలి. ఈ హామీలను నెరవేర్చకపోతే బిజెపి ప్రభుత్వాన్ని దింపేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా, మండల నాయకులు, పాల్గొన్నారు.

## సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 'జైలు భరో' -- నాయకుల అరెస్టు

అక్షరకలం బిబినగర్

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో బీబీనగర్ పట్టణ కేంద్రంలో చేపట్టిన 'జైలు భరో' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ?స్థానిక రహదారి బంగ్లా నుండి ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శన పోచంపల్లి చౌరస్తా సెంటర్ మీదుగా బ్రాహ్మణపల్లి చౌరస్తా వరకు ఉత్సాహంగా సాగింది.




అనంతరం పోచంపల్లి రోడ్డు చౌరస్తా సెంటర్ వద్ద ధర్నా నిర్వహిస్తుండగా పోలీసులు ప్రదర్శకులను అడ్డుకుని అరెస్టు చేశారు. ?ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కన్వీనర్ బండారు శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు బండారు శ్రీరాములు, పొట్ట యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే వరుణ యాగం

### -- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన 'వరుణ యాగం'లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొని వర్షభగవానుడి అనుగ్రహం రాష్ట్రంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతాంగం సంతోషంగా ఉంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. వానలు సమృద్ధిగా కురిసి, జలాశయాలు నిండి, ప్రతీ ఎకరానికి సాగునీరు అందాలనే ఉన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ యాగాన్ని తలపెట్టినట్లు తెలిపారు. వర్షాలు బాగా కురిసి, పంట దిగుబడులు పెరిగి, రైతన్నల ముఖాల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని భగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డ ప్రజాసంఘాలు

### -- జైల్ భరో ర్యాలీలో నాయకుల అరెస్ట్

అక్షరకలం నల్గొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో నిర్వహించిన 'జైల్ భరో' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు చేపట్టిన నిరసన ర్యాలీ కలెక్టర్ బంగ్లా వద్దకు చేరుకోగానే పోలీసులు నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి, అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం, వ్యవసాయ




కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను, విబిజి రాం జి పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిదినాలు పెంచి కనీస వేతనాలు అందించాలని, పంటలకు మద్దతు ధరతో పాటు విద్యుత్ సవరణ బిల్లు-2025 ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. హక్కుల సాధనకై రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ హాశం, దండెంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, నలపరాజు సైదులు, కొండా అనురాధ, కొండ వెంకన్న తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు

### --ప్రజా, కుల సంఘాల నాయకులపై పోలీసుల చర్యలు ఆపాలి

### --ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలి -- గోలి సైదులు






అక్షరకలం నల్గొండ

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తున్న ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులపై పోలీసు చర్యలు, అరెస్టులు, నిర్బంధాల ద్వారా ఉద్యమాలను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు ఆరోపించారు. ఇటీవల నల్లగొండ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వద్ద ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పోలీసు అధికారులను కలిసి తమ సమస్యలు, ఉద్యమ కార్యక్రమాలు, నాయకులపై తీసుకుంటున్న చర్యలపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల వద్ద నాయకులు జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, త్రిపురారం మండల పోలీస్ స్టేషన్లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కామర్ల జానయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకులు చింతపల్లి లింగమయ్య, బిసి విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూన యాదయ్య, ఇతర కార్యకర్తలు పోలీసు అధికారులతో కలిసి ఉన్న దృశ్యాలు నమోదయ్యాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై ప్రజా సంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని, వాటికి సమాధానాలు ఇవ్వాల్సింది పోయి పోలీసు కేసులు, అరెస్టులు, నిర్బంధాల ద్వారా గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గోలి సైదులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రశ్నించడం నేరం కాదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేరు. ఒకరిని అరెస్టు చేస్తే ప్రశ్నించే గొంతులు మరింత పెరుగుతాయి" అని ఆయన అన్నారు. ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులపై ఏవైనా కేసులు నమోదు చేసినా అవి చట్టబద్ధమైన ప్రక్రియలో, పారదర్శకంగా ఉండాలని, అనవసరమైన నిర్బంధాలు లేదా వేధింపులకు పాల్పడవద్దని ఆయన పోలీసు అధికారులను కోరారు. సామాజిక న్యాయం, ఎస్సీ హక్కులు, రిజర్వేషన్ల, ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై చర్చించి పరిష్కారం చూపే వరకు ప్రజాస్వామ్య, శాంతియుత మార్గాల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని గోలి సైదులు స్పష్టం చేశారు.

## తాటికోల్ జెడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి హెచ్ఎం బక్కయ్య చొరవ

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మండలం తాటికోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ వైభవానికి ప్రధానోపాధ్యాయులు బక్కయ్య తీవ్ర కృషి చేస్తున్నారు. పాఠశాలలో శాశ్వత కళావేదిక నిర్మాణం, వాష్‌రూమ్‌లు, ఆర్వో ప్లాంట్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.2.50 లక్షల లక్ష్యంతో దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. ?హెచ్ఎం పిలుపునకు స్పందించి, అమెరికాలో పీహెచ్‌డీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థి డాక్టర్ రవి ఎరుకల రూ.10,000 ఆర్థిక సాయం ప్రకటించారు. విరాళాల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉంటుందని, ప్రతి ఒక్కరూ 'మన పాఠశాల... మన బాధ్యత' అనే నినాదంతో ముందుకు రావాలని హెచ్ఎం కోరారు. సాయం చేయాలనుకునే దాతలు 9440564674 నంబరులో సంప్రదించవచ్చు.

# పాపన్నపేట మండల అధ్యక్షుడిగా జిన్నగోపాల్ మోర్చా నియామకం



**మెదక్, ఆగస్టు 10( అక్షరకలం ):**

పాపన్నపేట మండల అధ్యక్షుడిగా జిన్నగోపాల్ బిజెపి కిషన్ మోర్చా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిన్నగోపాల్ కిషన్ మోర్చా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన మండల అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేయూత పెన్షన్లతో అసహాయులకు రేవంతన్న ధీమా

**కొత్తగా 2.25 లక్షల మందికి చేయూత**



**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 10:**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేతి వృత్తిపై ఆధారపడిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే పెన్షన్లు భరోసాగా నిలుస్తాయని టీపీసీసీ కార్యదర్శి నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కొత్తగా చేయూత అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా సుమారు 2.25 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు పెన్షన్ ప్రయోజనం కల్పించనున్నట్లు తెలిపారు. దీంతో ఎన్నో కుటుంబాలకు నెలనెలా ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఆదాయ వనరులు తగ్గిపోయిన వారికి, భర్తను కోల్పోయిన మహిళలకు, దివ్యాంగులకు, చేనేత, కల్లు గీత కార్మికులు తదితర వర్గాలకు పెన్షన్ పథకం సామాజిక భద్రత కల్పిస్తోందన్నారు తెలంగాణ ప్రభుత్వం ఆసరా పెన్షన్ ను పేదలు గౌరవంగా జీవించేందుకు ఉద్దేశించిన సామాజిక భద్రతా పథకంగా అమలు చేస్తోందని తెలిపారు. “పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం కాదు.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అసహాయ వర్గాలకు ప్రభుత్వం అందించే భరోసా అని ఏఎంసీ చైర్మన్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు పెన్షన్ ఎంతో కీలకమని చెప్పారు. నెలనెలా అందే ఆర్థిక సహాయంతో మందులు, నిత్యావసరాలు, కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి కొంత వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటి వరకు పెన్షన్ అందని వారు, కొత్తగా అర్హత కల్గిన వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. దళారులను ఆశ్రయించవద్దని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 10:**

సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారు సోమవారం పర్యటించి పారిశుధ్యం, డ్రైనేజీ, నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రంతో కలిసి జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కమిషనర్ గ్రంథాలయం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, దోమల నివారణకు పిచికారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని 3వ వార్డు రంగధాంపల్లి బతుకమ్మ కుంటను కమిషనర్ పరిశీలించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నీరు కుంటలో కలవడంతో నీరు కలుషితమవుతోందని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఆయన కుంటను సందర్శించారు. డ్రైనేజీ నీరు కుంటలోకి చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. అలాగే 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో నూతన ఇంటి నిర్మాణానికి మంజూరైన అనుమతులకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ మల్లికార్జున్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఇంటి యజమానులను ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం, ప్రజా సమస్యలు, అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వంగ తిరుమల్ రెడ్డి, ముత్యల కనకయ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.





# పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి...

**- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి...**

**- కొల్చారం మండల గర్భిణీ స్త్రీలకు “మాతృదేవోభవ” కానుక.....**

**- కొల్చారం మండలంలో 300 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ....**

**కొల్చారం, ఆగస్టు 10(అక్షర కలం):**

కొల్చారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి “మాతృదేవోభవ” కార్యక్రమం ద్వారా 300 ప్రోటీన్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్, రంగపేటలోని రంగనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి



మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో “మాతృదేవోభవ” కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలతో కలిసి ఆవుల రాజిరెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు చందాపురం మధుసూదన్ రెడ్డి, నాయిని వెంకట్ గౌడ్ , నెల్లి సంగమేశ్వర్, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోశీడ కృష్ణ, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి, అంజా గౌడ్, రామకృష్ణారెడ్డి, పహాడ్, శ్రీశైలం, కొమ్ముల రవీందర్ గౌడ్, కోట శ్రావణ్ , వెంకట్ గౌడ్ , ఊరడి విజయ్ అశోక్, అయిలి నవీన్, దర్జీ రాజు, ఆగంగౌడ్ , పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# “షభాష్ తుమ్మల”

**“అభివృద్ధి మీ అభిమతం-అదే ప్రజల మనోగతం”**

**“పాలేరు నుండి పర్ణశాల వరకు అభివృద్ధే ప్రధానం”**

**“సామిజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్”**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

ఐదు శదతాబ్ధాల రాజకీయ జీవితం నలుగురు ముఖ్యమంత్రుల దెగ్గర ఇరువైసంవత్సరాల పైబడి రాష్ట్ర క్యాబ్ నెట్ లో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేసి ఇప్పటికి కొనసాగుతున్న “తుమ్మల”దేశంలో ఏకైక రాజకీయ నాయకుడిగా అరుధైన రికార్డు తుమ్మల సొంతం. మచ్చలేని రాజకీయ నాయకుడిగా, అవినీతి తన దరిదాపులోకి రానీయకుండ అభివృద్దే తన ధేయం గా ఖమ్మం జిల్లా ను అభివృద్ధి ప్రధంలో నడుపుతున్న తుమ్మల రాష్ట్ర, జిల్లా చరిత్ర లో ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలబడే నాయకుడు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కి తన రాజకీయ జీవితం పూర్తి గా అంకితం చేసిన అరుదై న నాయకుడిగా ప్రజలు చెప్పుకొంటున్నారు. ఈ రకమైన ప్రజల మనోగతానికి, అనుకోటానికి కారణం లేకపోలేదు. ప్రజలు విశ్వసించే బలమైన కారణం ఉంది. జిల్లాలో ఎటుచూసిన రోడ్లు, జాతీయ రహదారులు, త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు, ప్రజా అవసరాలను దృష్టి లో పెట్టు కొని పాలేరు నుండి పర్ణషాలవరకు చేసిన అభివృద్దే దీనికి కారణం లిశాశ్వతంగా అభివృద్ధి కి పునాదులు వేస్తు, భావితరాల మనుగడకు, వారి అవసరాలను దూరదృష్టితో ప్రణాళిక రచించడం తుమ్మల సొంతం. అందుకే తుమ్మల కు అభివృద్ధి ప్రదాతగా నామకరణం సార్ధకత అయింది. “అభివృద్ధి అంటే తుమ్మల, తుమ్మల అంటే అభివృద్ధి” అనటానికి ఖమ్మం చుట్టూ అభివృద్ధి వలయం లా విస్తరణ జరిగింది, జరుగుతుంది. దానికి నిదర్శనం పాలేరులో రిజర్వాయరు ఉండి చెంతనే చెరువు ఉన్నా చింత తప్పని రైతాంగానికి, పాలేరు నియోజకవర్గం రైతాంగానికి శాశ్వితంగా సాగునీరు, త్రాగునీరు కల్పన చేసిన అపర భగీరధుడు తుమ్మల. పాలేరులో భక్తరామదాసు ప్రాజెక్ట్ తో కూసుమంచి, తిరుమనాయపాలెం మండల రైతాంగం కళ్ళలో ఆనందం, చిరునవ్వు చూసిన తుమ్మల రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ తో మండలంలో ఉన్న 32 చెరువులు నింపే



కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రఘునాదపాలెం చిరకాల స్వప్నం సాకారంచేసి ఆ రైతుల మొహంలో ఆనందం, చిరునవ్వు చూశారు తుమ్మల. అదేవిదంగా 350 కోట్ల ప్రభుత్వ నిధుల తో ఇంటిగ్రేటెడ్ పాటశాలకు శంకుస్థాపన చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూస్తున్నారు. ఖమ్మం మెడికల్ కాలేజీ తో పాటు ప్రపంచంలో 250 విద్యాసంస్థలు నెలకొల్పిన స్వచ్ఛంద సంస్థ స్వామి నారాయణ పాఠశాలను ఖమ్మం రప్పించిన ఘనత తుమ్మలది. లితిరుమల తిరుపతి దేవస్థానం చే తెలంగాణ లో మొట్టమొదటి శ్రీవెంకటేశ్వర దేవాలం ఖమ్మంలో నెలకొల్పి దానిచే దార్మిక, ఆద్యాత్మిక, వేదపాఠశాల స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం కోసం భారినిధులతో శ్రీకారం చుట్టారు. వీటికి అనుగుణంగా ఆంద్రా, తెలంగాణ జాతీయ రోడ్ల నిర్మాణం చేశారు. దీనిద్వార గ్రీన్ ఫీల్డ్ రోడ్ల విస్తరణ తో పాటు వివిధ ప్రాంతాలను కలుపుతు రహదారులు అనుసంధానం చేశారు. దీనికి తుమ్మల అనుభవం ఎంతగానో ఉపయోగపడింది అని చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించి అవసరాలకు అనుగుణంగా చేర్పులు మార్పులు చేసి అనుమతులతో పాటు నిధులను బారీగా మంజూరు చేపించండంలో ప్రణాళికలకు రూపకల్పన చేశారు అనడంలో ఏలాంటి సందేహం లేదు. దీనివలన అటు విజయవాడ,అమరావతి,విశాకపట్టణం, రాజమండ్రి, హైదరాబాద్ తో పాటు ఇటు వరంగల్ కోదాడ పలు ముఖ్య పట్టణాలకు సులువుగా రెండు, మూడు గంటలలో తమ ప్రాంతాలకు సురక్షితంగా చేరుకొనేలా చేసిన ఘనత తుమ్మలది. సూర్యపేట ఖమ్మం రోడ్డుతో పాటు రాజమండ్రి కి అనుసందానం లో తుమ్మల శ్రమ ఎంతగానో ఉంది ఖమ్మం పట్టణ రోడ్ల విస్తరణతో పాటు ఖమ్మం పట్టణ సుందరీకరణకు అనునిత్యం ప్రణాళికలు రచిస్తు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురి కాకుండా కరకట్టకు శ్రీకారం చుట్టి భద్రాచలం వరద ముంపు నుండి శాశ్వతంగా పరస్కారం చూపినట్టు గా ఖమ్మం పట్టణం మున్నేరు వరద ముంపుకు గురికాకుండా మున్నేరు ఇరుప్రక్కల వరదనివారణ గోడల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. మున్నేరుపై సుందరీకరణతో తీగలవంతేన పూర్తి కావస్తుంది. అదేవిదంగా కైకొండాయిగూడెం యుపిహెచ్ కాలనీ ప్రజలతో పాటు గ్రానైట్ కార్మికులు ఇల్లందు రోడ్ నుండి చుట్టూ తిరిగి వెళ్ళకుండా నేరుగా శ్రీశ్రీ హోటల్ ముందు నుండి ఖమ్మం పట్టణంలోకి నేరుగా వచ్చేవిధంగా యన్ యస్ పి కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే అనుతులు తెచ్చి పనులు ప్రారంభించుటకు టెండర్లు ఖరారు చేస్తున్నారు. దీనివల ఇల్లందు రోడ్డు కొంత రద్దీ తగ్గుతుంది. ప్రజలు చుట్టూ తిరిగి ఖమ్మం పట్టణం లోకి రావడం తగ్గుతుంది. ఎంతో కాలంగా అక్కడి ప్రజల చిలకాల ఆకాంక్ష నేటికి తుమ్మల అమలు చేస్తున్నందుకు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు లిదేశంలోనే ఫామాయిల్ సాగు తెలంగాణ నెంబర్ గా ఉండేలా, ఫామాయిల్ సాగులో రైతులకు ఆదాయం చేకూరాలని స్వయంగా తాను సాగు చేస్తూ ఫామాయిల్ సాగు విస్తరణకు విశేషమైన కృషిచేస్తున్న రైతు భాందవుడు తుమ్మలగా రైతులు కొనియాడుతున్నారు. లిఅదేవిదంగా రానున్న రోజుల లో ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి తో పాటు యువత ఉపాది అవకాశాల కొరకు ప్రణాళిక రచించి యువత జీవనోపాదికి మార్గదర్శకులుగా నిల్వాలని కోరుకొందాం. జయహో తుమ్మల అని షభాస్ తుమ్మల అని రైతులు జై కొడుతున్న మాదిరిగా తుమ్మలను యువత జేజేలు కొట్టేలా వారి జీవితాలకు ఒక మార్గం చూపుతారని ఆశిద్ధాం.

# విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం

**50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం**

**సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం**

**విలేకరుల సమావేశంలో విమలక్క**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :**

అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూడత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్ణ సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టీపీ జెఏసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.



# లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా లాల్‌దర్వాజాలోని శ్రీ సింహవాహిని అమ్మవారిని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ౧+ూ+ణజఖీూ చైర్ పర్సన్ సరిత, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఉమెన్ కమిషన్ ఛైర్పర్సన్ గద్వాల విజయలక్ష్మి , అంజలి యాదవ్, దర్శించుకున్నారు... ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు..బోనాల పండుగ హైదరాబాద్‌కు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక పండుగ అని నేతలు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశ, విదేశాల్లోని హిందూ భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. అమ్మవారి దయతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు నేతలు తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా భక్తులందరికీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని, బోనాల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955